నిజాయితీతో పనిచేయండి

- నేర రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దాలి
- రాచకొండ పోలీసులతో డీజీపీ జితేందర్

సిటీబ్యూరో, జనవరి 29(నమస్తే తెలంగాణ): విధి నిర్వహణలో పారదర్శకం, నిజాయితీ, జవాబుదారితనంగా ప్రజలతో మమేకమవుతూ నేర రహిత సమాజమే ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు పని చేయాలని డీజీపీ జితేందర్ సూచించారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలో కమిషనరేట్ ఉన్నతాధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సీపీ సుధీర్‌బాబుతోపాటు అన్ని విభాగాల డీసీపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ.. దేశంలోని టాప్ పది రాష్ట్రాల్లో తెలంగాణ ప్రథమ స్థానంలో ఉందన్నారు. ఉన్నతాధికారులు క్రమం తప్పకుండా తమ పరిధిలో ఉన్న స్టేషన్లను ప్రత్యక్షంగా సందర్శించి సిబ్బంది పనితీరును సమీక్షించాలని, స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ప్రత్యేక ప్రణాళికలు రూపొందించుకోవాలని సూచించారు. రోజు వారి పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని, వీలైనంత తక్కువ సమయంలో బాధితుల వద్దకు పోలీసులు చేరుకోవాలన్నారు. నేరస్థులను పట్టుకోవడంలో సాంకేతిక ఆధారాలు, సీసీటీవీ కెమెరాలను ఉపయోగించుకోవాలని, అంతర్రాష్ట్ర దొంగల ముఠాలను వెంటాడి పట్టుకోవాలని, పాత నేరస్థుల కదలికలపై నిఘా ఉంచాలన్నారు. విజిబుల్ పోలీసింగ్, పుట్ పెట్రోలింగ్‌కు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

డీజీపీ జితేందర్

సైబర్ నేరాలపై పిరుమల్ అవగాహన

ప్రారంభించిన నగర సీపీ సీవీ ఆనంద్

సిటీబ్యూరో, జనవరి 29(నమస్తే తెలంగాణ): సైబర్ నేరాలు అరికట్టేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రైవేట్ సంస్థలతో కలిసి ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. దీనిలో భాగంగా పిరుమల్ క్యాపిటర్ అండ్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్(పిరుమల్ ఫైనాన్స్) సంస్థ ముందుకొచ్చిందని సీపీ వెల్లడించారు. హైదరాబాద్ సైబర్‌క్రైమ్ పోలీసులతో కలిసి పిరుమల్ సంస్థ సైబర్‌నేరాలను అరికట్టేందుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తుందని, బుధవారం అవగాహన కార్యక్రమాలను బంజారాహిల్స్‌లోని కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పిరుమల్ సంస్థ ఇతర రాష్ట్రాల్లోనూ అవగాహన కల్పిస్తుందని, తాజాగా మన రాష్ట్రంలోనూ నిర్వహించేందుకు ముందుకొచ్చిందని తెలిపారు. 15రోజులపాటు నిరంతరాయంగా(ట్యాగ్ లైన్–సబ్‌కి నియత్ సాఫ్ నై హోతీ) వివిధ సంస్కృతిక కార్యక్రమాలతో ప్రజలకు అర్థమయ్యేలా సైబర్‌నేరాలు జరుగుతున్న తీరు, వాటిని అడ్డుకోవడంపై అవగాహన కల్పిస్తారన్నారు.

కాల్పుల దోపిడీ దొంగలను పట్టుకుంటాం..

హైదరాబాద్ అఫ్జల్‌గంజ్‌లో జరిగిన దోపిడీ దొంగల కాల్పులపై హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్ స్పందించారు. కాల్పుల ఘటనలో నిందితుల కోసం గాలింపు కొనసాగుతుందని, తెలంగాణ, కర్ణాటక, బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల పోలీసులు వెతుకుతున్నారన్నారు. కాల్పులు జరిపిన నిందితులు బీహార్‌వాసులుగా గుర్తించామని, నిందితులపై అక్కడి ప్రభుత్వం రూ.3లక్షల రివార్డు సైతం ప్రకటించిందని తెలిపారు. నిందితులు తప్పించుకోవడానికి మాస్టర్‌మైండ్ వాడుతున్నారని, ఒకటిన్నర ఏండ్లుగా పోలీసులకు దొరకకుండా తిరుగుతున్నారని, నిందితులను త్వరలో పట్టుకుంటామని, వదిలే ప్రసక్తే లేదన్నారు. నగరంలో కాల్పులు జరిపిన దోపిడీ దొంగలు నార్త్‌వైపు వెళ్తారని భావించినా, సికింద్రాబాద్ నుంచి కూకట్‌పల్లి, మియాపూర్ చేరుకొని ప్రధాన రహదారి మీదుగా చెన్నై వైపు వెళ్లారని సీపీ తెలిపారు.

గుండెపోటుతో కానిస్టేబుల్ మృతి

కార్తీక్(ఫైల్)

బేగంపేట్, జనవరి 29: మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహించే కార్తీక్ హఠాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. మార్కెట్ ఇన్‌స్పెక్టర్ రాఘవేంద్ర తెలిపిన ప్రకారం.. గుంటూరు జిల్లా బాపట్ల మండలం చెరుకుపల్లి గ్రామానికి చెందిన కార్తీక్(25) 2020 బ్యాచ్‌కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం కార్తీక్ మార్కెట్ పోలీస్‌స్టేషన్‌లో కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఇటీవలే వివాహం కూడా చేసుకున్నాడు. ఈనెల 18వ తేదీన పోలీస్‌స్టేషన్‌లో లీవ్ తీసుకొని స్వగ్రామానికి వెళ్లాడు. బుధవారం ఉదయం ఇంట్లో సాధారణంగా తిరుగుతూ ఒక్కసారిగా గుండె పోటు రావడంతో కుప్పకూలిపోయాడు. కుటుంబసభ్యులు అతడిని ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని పోలీసులు తెలిపారు. దీంతో బంధువులు, తోటి సిబ్బంది తీవ్ర ఆందోళనకు గురయ్యారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

అవగాహన సదస్సులో రాచకొండ సీపీ సుధీర్‌బాబు

రోడ్డు భద్రతా అవగాహన సదస్సులో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు, డ్రైవర్లు, పోలీసులు, మాట్లాడుతున్న సీపీ సుధీర్‌బాబు

ఘట్‌కేసర్, జనవరి 29: ప్రతిఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రమాదాలను అరికట్టాలని రాచకొండ పోలీసు కమిషనర్ సుధీర్‌బాబు తెలిపారు. ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధి అంకుషాపూర్‌లోని ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలలో రాచకొండ సీపీ సుధీర్‌బాబు నేతృత్వంలో రాచకొండ భద్రతా మండలి సహకారంతో జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా బుధవారం రోడ్డు భద్రత అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో ఏసీఈ ఇంజినీరింగ్ కళాశాలతోపాటు విజ్ఞాన్ మహిళా ఇంజినీరింగ్ కళాశాల, సంస్కృతి ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులు, బస్సు డ్రైవర్లు, ఆటోడ్రైవర్లు, శ్రీనివాస టూర్స్ అండ్ ట్రావెల్స్ చెందిన డ్రైవర్లు రోడ్డు భద్రతా శిక్షణ అవగాహన సదస్సులో పాల్గొన్నారు. విద్యార్థులు డ్రైవింగ్ చేసేటప్పుడు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలన్నారు. వేగానికి సంబంధించిన ప్రమాదాల ప్రభావాన్ని తగ్గించడానికి సమర్థవంతమైన వేగ నియంత్రణ చర్యలు తీసుకోవాన్నారు. సీట్ బెల్టు, హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదాలు జరిగినా ప్రాణనష్టం ఉండదన్నారు. మద్యం మత్తులో డ్రైవింగ్ చేయడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించడం వల్ల వాహనాలు నడిపే వారు, రోడ్డుపై వెళ్లే వారు క్షేమంగా ఉంటారని చెప్పారు. ప్రమాదాలను నివారించడంలో పోలీసులకు మద్దతు ఇస్తూ ట్రాఫిక్ యోధులుగా ప్రతి ఒక్కరూ మారాలని సూచించారు. రోడ్డు భద్రత నియమాలు ఉల్లంఘిస్తే చర్యలు కఠినంగా ఉంటాయని హెచ్చరించారు. రహదారి భద్రతా నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రతి ఒక్కరితో ప్రతిజ్ఞ చేయించారు. ట్రాఫిక్ మార్షల్స్ యొక్క స్వచ్ఛంద సేవలను ఆయన ప్రశంసించారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదాల్లో కుటుంబ సభ్యులను కోల్పోయిన బాధితులతో మాట్లాడించారు. డీసీపీలు కె.మనోహర్, మల్లారెడ్డి, శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రమాద నివారణపై పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో చీఫ్ కోఆర్డినేటర్ ఎంఎస్. సావిత్రి ముథయాలా, రోడ్ సేఫ్టీ కోఆర్డినేటర్ ఎం.ఆర్.రాజేశ్, జగన్ యాదవ్, సూర్యనారాయణ, మల్కాజిగిరి ఏసీపీ చక్రపాణి, ఇన్‌స్పెక్టర్లు పరశురాం, రాజు వర్మ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించండి

యూనిఫాం వేసుకోండి.. ఆటోడ్రైవర్లకు అవగాహన కల్పించిన వెస్ట్‌జోన్ డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్

ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ట్రాఫిక్–1 డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్

జూబ్లీహిల్స్, జనవరి 29 : డ్రెస్ కోడ్ పాటించకుండా.. 'ఏయ్ ఆటో'! అని అనిపించుకోకండి.. యూనిఫాం వేసుకుని 'ఆటో డ్రైవర్ అన్నా' అని మర్యాదగా పిలిపించుకోండని నార్త్ అండ్ వెస్ట్ జోన్ డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్ పేర్కొన్నారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవంలో భాగంగా బుధవారం యూసుఫ్‌గూడ కోట్లవిజయభాస్కర్‌రెడ్డి స్టేడియం ఆవరణలో ఆటో డ్రైవర్‌లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్–1 డీసీపీ రాహుల్ హెగ్డే మాట్లాడుతూ.. నగరంలో ఆటోలు నడిపే డ్రైవర్‌లు ట్రాఫిక్ ఉల్లంఘనలకు పాల్పడకుండా విధిగా కొన్ని నియమాలు పాటించాలన్నారు. ఆటోడ్రైవర్‌ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ఆటో డ్రైవర్‌లు పాటించాల్సిన నియమాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటో డ్రైవర్‌లకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఆటోడ్రైవర్‌లు యూనిఫాం వేసుకోకపోవడం, స్టాప్‌లైన్ దాటడం, సిగ్నల్ జంప్ చేయడం, లైసెన్స్ లేకుండా వాహనం నడపడం, సరైన రిజిస్ట్రేషన్ లేకపోవడం, సరైన స్థలంలో పార్కింగ్ చేయకపోవడం, వాహనాలను వేరే వ్యక్తులకు ఇవ్వడం, ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడపడం వంటి ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని తెలిపారు. ఆటో డ్రైవర్‌లపై ఆధారపడి వారి కుటుంబాలతోపాటు ప్రయాణికుల కుటుంబసభ్యులు కూడా ఉంటారని, రోడ్డు నియమాలు పాటిస్తూ వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఆటోడ్రైవర్‌లపై ఉందన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్‌ల సమస్యపై మాట్లాడుతూ.. జిల్లాల నుంచి వచ్చే ఆటోలు, ట్యాక్సీలు, రిజిస్ట్రేషన్ లేని ఓలా, ఊబర్ వంటి ద్విచక్ర వాహనాలతో నగరంలోని ఆటో డ్రైవర్‌లకు జరిగే నష్టాలపై సంబంధిత శాఖలతో సమన్వయం చేస్తామన్నారు. కార్యక్రమంలో వెస్ట్‌జోన్ ట్రాఫిక్ ఏసీపీ హరిప్రసాద్, ఎస్ఆర్‌నగర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ పి.సైదులు, జూబ్లీహిల్స్, బంజారా హిల్స్, పంజాగుట్ట ఇన్‌స్పెక్టర్లు, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

OLD AGE HOME

★వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-326937

BUSINESS OFFER

★Wanted Investors for My Client: 1 Lakh to 1 Crore. Contact: A.M.Suree Goud. Legally, Safe, Secure & Dynamic Investment. Advisor, Advocate, Arbitrator & Legal Advisor. 9391665516, 8106826332. NT-337722

★మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ కావలెను. 8106734546. NT-329010

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

PLOT FOR SALE

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్‌స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★సాగర్ హైవే ఫేసింగ్ HMDA ఫైనల్ అప్రూవల్స్‌తో ఇబ్రహీంపట్నం గురునానక్ కాలేజీ దగ్గరలో ప్లాట్లు కలవు. బ్యాంక్ లోన్ లభిస్తుంది. 9959875653, 8688385598. NT-337373

PLOT FOR SALE

★శ్రీశైలం హైవే ఫ్యూచర్ సిటీ, ఫాస్ట్‌గా డెవలప్‌మెంట్ చెందుతున్న హైవే దగ్గర 8 లక్షలకే 200 గజాల ప్లాట్. సంప్ర: 9396882299. NT-329051

HMDA PLOTS

★HMDA, RERA అప్రూవ్డ్ ORR Exit No. 10 బండరావిరాల గేటెడ్ వెంచర్‌లో Premium Villa Plots కలవు. ఆ॥ డె॥ స్పాట్ రిజి॥ విత్ బ్యాంక్ లోన్. ఫోన్: 8464919899. NT-337776

PLOTS & LANDS FOR SALE

★చేవెళ్ల పరిసర ప్రాంతాలలో HMDA, DTCP, GP లేఅవుట్స్ నందు "ఓపెన్ ప్లాట్లు" మరియు "వ్యవసాయ భూములు" అమ్మకానికి కలవు. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. Contact: 9000084422, 9848940940. NT-337725

LAND FOR SALE

★మన తెలంగాణలో కొల్లాపూర్–తిరుపతి హైవే మరియు బెంగుళూర్ హైవేలో ఫామ్‌ల్యాండ్ శ్రీగంధం మొక్కలతో, 1/2 ఎకరం భూమి కేవలం 15 లక్షలు మాత్రమే. Ph: 9177619716. NT-337362

WANTED

jobs Apply Now!

★అర్జెంటుగా శేరిలింగంపల్లి మున్సిపాలిటీలో పని చేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. మంచి జీతం. సంప్ర: 9392663777, 9246663777. NT-326647

CHANGE OF NAME

★I, VARUNI GOYAL, D/o. Sandeep Goyal, R/o. Villa No. 7, Sunrise Valley, Golden Heights Colony, Upperpally, RR Dist., TG-048. Changed My Name as VARUNI GARG, W/o. Sanchit Kumar Garg. NT-329069

★I, SANJAY GARG, S/o. Rambilas Agarwal, R/o. 21-7-100, Near High Court, Ghansi Bazar, Hyd., TG-500 002. Changed My Name as "SANJAY KUMAR". NT-329069

★I, CHIVUKULA RAGHAVENDRA, S/o. Chivukula Shrinivasan, R/o. A-414, Gulmohar Gardens, Surya Nagar, Mallapur, Rachakonda, Medchal, Hyderabad, Telangana-500 076, Changed My Name from CHIVUKULA SHRINIVASAN RAGHAVENDRA to CHIVUKULA RAGHAVENDRA, S/o. Chivukula Shrinivasan for all purposes. Afdvt. No. 767219, Dt: 23-01-2025. NT-330455

CHANGE OF NAME

★I, CHIVUKULA SHRINIVASAN, S/o. Chivukula Nagabushanam, R/o. A-414, Gulmohar Gardens, Surya Nagar, Mallapur, Rachakonda, Medchal, Hyderabad, Telangana-500 076, Changed My Name from CHIVUKULA NAGABUSHANAM SHRINIVASAN to CHIVUKULA SHRINIVASAN, S/o. Chivukula Nagabushanam for all purposes. Afdvt. No. 767220, Dt: 23-01-2025. NT-330455

★I, NASEEM BEGUM, W/o. Shaik Abdul Rasheed, R/o. 8-3-635/2, Tawakal Nagar, Yellareddyguda, Khairtabad, Hyderabad-500 073, have Changed My Name to NASEEMUNISSA BEGUM for all purposes. NT-13042

★I, VENKATA NAGA LAKSHMI PAVANI, D/o. Jalam Raju Uppalapati, W/o. Kakarlapudi Venkateswarlu, R/o. H.No. 5-9/22, Srinivasa Lake View Villas, Bachupally, Hyderabad-500 090. Changed My Name as KAKARLAPUDI PAVANI for all purposes. NT-08249

LOST

★I, KARNATI RADHIKA, W/o. Karnati Shivaprasad, R/o. H.No. 5-6-106, Rd.No. 7, Vaidehinagar, Vanasthalipuram, Hyd-500 070, TG. State, vide Sale Document No. 1213/2018. That the above Original Sale Document has been Lost by me while travelled by 25/01/2025, My own Vehicle from My Residence to NGO's for taking Xerox purpose. If found, pls. Contact me: 9391016325. NT-326648

★I, MUDRAKOLA ROHIT DESAI, S/o. Raj Desai Mudrakola, R/o. H.No. 16-1-475/1, Poosala Basthi, Near Venkateshwara Temple, Saidabad, Hyderabad-500 059. Lost My Passport bearing No: V3177035, while shifting from one Room to another Room in My House. If anyone found, please Contact: Ph: 93945 82028. NT-329070

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-683, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
అమీర్‌పేట్, మెహదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

రాచకొండ సీపీ సుధీర్‌బాబు

స్వాధీనం చేసుకున్న ఆభరణాలను చూపిస్తున్న రాచకొండ సీపీ సుధీర్‌బాబు

సిటీబ్యూరో, జనవరి 29(నమస్తే తెలంగాణ): దృష్టి మళ్లించి చోరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర దొంగల ముఠాను యాద్రది భువనగిరి జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల నుంచి రూ.17 లక్షల విలువైన బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం నేరేడ్‌మెట్‌లోని రాచకొండ కమిషనరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కమిషనర్ సుధీర్‌బాబు వివరాలు వెల్లడించారు. భువనగిరి బస్‌స్టేషన్‌లో ఈ నెల 21వ తేదీన ఓ మహిళ దృష్టి మళ్లించి ఆమె మెడలో ఉన్న బంగారు చైన్‌ను గుర్తుతెలియని వ్యక్తులు దోపిడీ చేశారనే ఫిర్యాదుపై భువనగిరి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దర్యాప్తులో ఈ దొంగల ముఠాపైనా కింద అసలు నోట్లు పెట్టి మధ్యలో కాగితాలతో నోట్ల కట్టలను తయారు చేసి వాటిని అసలు నోట్లుగా నమ్మించే ప్రయత్నం చేస్తారు. మహిళలను మభ్యపెట్టి ఈ నోట్లను చూపిస్తుండగా, మరో గ్యాంగ్ వచ్చి మరో విధంగా మాట్లాడి బాధితులపై వివిధ రకాల ఒత్తిడి పెంచి వారి దృష్టి మళ్లించి వారి వద్ద ఉన్న సొమ్మును దొంగిలించి పరారవుతుంటారు. పోలీసులు ఇదంతా అంతర్రాష్ట్ర ముఠా పని అని భావించి ఆ దిశగా దర్యాప్తు చేపట్టారు.

అంతర్రాష్ట్ర ముఠా...

నగర శివారులో గుండ్లపోచంపల్లిలో గుజరాత్ రాష్ట్రానికి చెందిన గుజరాతి కిషన్ ప్లాస్టిక్ ఫ్లవర్ బిజినెస్ చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అతడు అదే వ్యాపారం నిర్వహించే ఢిల్లీకి చెందిన రామ్‌లాల్, శ్యామ్‌లాల్, కోలీ, మరో జ్యువెనల్‌లతో పాటు గుల్షన అలియాస్ గుల్ల, దీపక్‌లతో కలిసి ఒక ముఠాను ఏర్పాటు చేశాడు. ఈ ముఠా బాధితుల వద్దకు వెళ్లినప్పుడు రెండుగా విడిపోతుంది. గుల్షన్, దీపక్‌లు పరారీలో ఉండగా.. మిగతా నిందితులు పోలీసులకు పట్టుబడ్డారు. వారిని విచారించడంతో భువనగిరిలో నమోదైన కేసుతోపాటు సైబరాబాద్, హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోనూ మరో ఏడు నేరాలు చేసినట్లు ఒప్పుకున్నారు. దీంతో నిందితులను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 7 బంగారు గొలుసులు 232.75 గ్రాముల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి డీసీపీ రాజేశ్ చంద్ర, భువనగిరి ఏసీపీ రాహుల్‌రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

స్నేహితుడి భార్యను బెదిరించి.. బంగారు గాజుల అపహరణ

పోలీసుల అదుపులో నిందితుడు

మాదాపూర్, జనవరి 29: విలాసవంతమైన జీవనానికి అలవాటుపడి సులభంగా డబ్బు సంపాదించాలన్న ఆలోచనతో దొంగతనాలకు అలవాటుపడ్డాడు ఓ ఐటీ ఉద్యోగి. ఈ నేపథ్యంలో ముసుగుతో స్నేహితుడి భార్యను కత్తితో బెదిరించి ఆమె వద్ద నుంచి రెండు బంగారు గాజులను అపహరించాడు. ఫిర్యాదు అందుకున్న పోలీసులు దర్యాప్తు చేయగా.. నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించగా దొంగతనం చేసినట్లు ఒప్పుకున్నాడు. దీంతో నిందితున్ని అరెస్ట్ చేశారు. మాదాపూర్ క్రైం ఇన్‌స్పెక్టర్ విజయ్ నాయక్ తెలిపిన ప్రకారం.. కడప జిల్లాకు చెందిన కాళహస్పి హరికృష్ణ (35) బీటెక్ పూర్తి చేసి ఉద్యోగం నిమిత్తం గచ్చిబౌలిలోని ఓ ప్రైవేట్ సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా విధులు నిర్వహిస్తున్నాడు. ఈనెల 25వ తేదీన ఉదయం 11:15 గంటల సమయంలో మాదాపూర్ చందానాయక్ తండాలోని రోడ్డు నం.34లోని దేవి హోమ్స్‌లో తన కంపెనీలో పనిచేస్తున్న సహోద్యోగి మణికంఠ నివాసం ఉంటున్నాడు. మణికంఠ ఇంట్లోలేని సమయంలో ముసుగు వేసుకొని ఇంట్లోకి దొంగతనానికి వెళ్లాడు. మణికంఠ ఇంట్లో అతడి భార్య, 18 నెలల కుమార్తె ఉండగా.. అతడి భార్యని కత్తితో బెదిరించడంతోపాటు మెను గాయపరిచి రెండు బంగారు గాజులను అపహరించి వెళ్లాడు. దీంతో మణికంఠ మాదాపూర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేయగా దొంగతనానికి పాల్పడిన హరికృష్ణను అదుపులోకి తీసుకొని విచారణ చేయగా నేరం చేసినట్లు అంగీకరించాడు. దీంతో అతన్ని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. నిందితుడి వద్ద నుంచి 20 గ్రాముల రెండు బంగారు గాజులు, హీరో హెచ్ఎఫ్ డీలక్స్ ద్విచక్ర వాహనం(టీజీ 08 3585), కత్తి 1, ఐక్యూ స్మార్ట్ ఫోన్ 1లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.60వేల వరకు ఉంటుందని చెప్పారు. ఇదిలా ఉండగా.. హరికృష్ణ భార్యతో విబేధాలు కావడంతో విడాకులు తీసుకున్నాడని, విలాసవంతమైన జీవనానికి అలవాటుపడి డబ్బులు సరిపోక దొంగతనాలు, దోపిడీలకు పాల్పడినట్లుగా పోలీసులు తెలిపారు.

బొల్లారం ఆర్మీ పబ్లిక్ పాఠశాలకు బాంబు బెదిరింపు

తప్పుడు మెసేజ్ అని తేల్చేసిన పోలీసులు

బొల్లారం, జనవరి 29: బొల్లారంలోని ఆర్మీ పాఠశాలకు బుధవారం ఆకతాయిలు నుంచి ఈ–మెయిల్‌కు బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో ఆర్మీ, స్థానిక పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. ఆర్మీ, పోలీస్ అధికారులు విద్యార్థులను ఇంటికి పంపించి పాఠశాలలో, చుట్టు పక్కల ప్రాంతాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. బాంబు బెదిరింపును ఆర్మీ పాఠశాలకు గుర్తు తెలియని వ్యక్తులు మెయిల్ ద్వారా మెసేజ్ పంపించినట్లు ఆర్మీ పోలీస్ అధికారులు గుర్తించారు. ఈ మెయిల్ మెసేజ్ బెదిరింపు తమిళనాడు నుంచి వచ్చినట్లు సమాచారం. అయితే ఈ మెసేజ్ తప్పుడు మెసేజ్ అని, గుర్తు తెలియని ఆకతాయిలు ఈ పని చేసి ఉంటారని అధికారులు తేల్చారు. ఇలాంటి వదంతులు ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదని, ఈ విషయమై ఆర్మీ, పోలీసులు నిత్యం అప్రమత్తంగా ఉన్నారని అధికారులు తెలిపారు.

లాయర్స్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరణ

నాంపల్లి క్రిమినల్ కోర్టుల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి రాజ్యవర్ధన్‌రెడ్డి చేతులమీదుగా బుధవారం లాయర్స్ ఫోరం క్యాలెండర్ ఆవిష్కరించారు. లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టీస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రిస్వామి కురుమ మాట్లాడుతూ...తెలంగాణలోని అన్ని బార్ అసోసియేషన్లలో ప్రాక్టీస్ చేస్తున్న జూనియర్ న్యాయవాదులకు ఉపకార వేతనాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గోకుల్, రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి శ్రీనాథ్, సంయుక్త కార్యదర్శి మామిడాల రమేశ్, సీనియర్ న్యాయవాదులు రమణగౌడ్, షావుకారి శ్రీనివాస్, గంప వేంకటేశ్, లక్ష్మణ్‌గంగా, డి.అనంతరఘు తదితరులు పాల్గొన్నారు.

– నాంపల్లి క్రిమినల్ కోర్టులు, జనవరి 29(నమస్తే తెలంగాణ)

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

రెడ్డి సామాజిక వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేసిన తీన్మార్ మల్లన్నపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో రెడ్డి సంఘం ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో రెడ్డి సంఘం ప్రతినిధులు రజితారెడ్డి, కల్పనరెడ్డి, తదితరులు పాల్గొన